ఆంధ్రజ్యోతి


andhrajyothy.com

నిజామాబాద్

జిల్లా వార్తలు

5

ఆదివారం 19 అక్టోబరు 2025



విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహిపాల్

డొంకేశ్వర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్రఉపాధ్యక్షుడిగా డొంకేశ్వర్ మండలం గంగసరం గ్రామానికి చెందిన శ్రీరామ్‌మహిపాల్ చారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కార్యాలయంలో కొలే జగన్నాథం నుంచి హైదరాబాద్ లోనిరాష్ట్ర కార్యాలయంలో నియా మక పత్రాన్ని అందించారు.



నియామక పత్రం అందుకుంటున్న మహిపాల్

జిల్లా వైద్య కళాశాలలో పీజీ సీట్ల పెంపు

సుభాష్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా వైద్య కళాశాలకు పీడియాట్రిక్ విభాగంలో 4 పీజీ సీట్లు డెర్మటాలజీ విభాగంలో 4 పీజీ సీట్లు కొత్తగా అందుబాటులోకి వచ్చాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు. పీడియాట్రిక్ విభాగంలో పాత 3 సీట్లతో కలిపి 7 పీజీ సీట్లకు పెరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీజీ సీట్లు పెరగడంతో ప్రజలకు మరింత సేవలు మెరుగు అవుతాయని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ జలగం తిరుపతిరావు, డాక్టర్ నాగమోహన్, డాక్టర్ కిశోర్, హెచ్‌వోడీలు, ఫ్యాకల్టీ, ఆఫీస్ సూపరింటెండెంట్, సిబ్బంది సహకారంతోనే సాధ్యమైందని తెలిపారు. మన వైద్యవిద్యార్థులకు పీజీసీట్లు స్థానికంగా లభిస్తాయన్నారు. రోగులకు వైద్యసేవలు మరింత మెరుగుఅవుతాయని తెలిపారు.

- నడి రోడ్డుపై కానిస్టేబుల్ మృతి.. స్పందించని జనాలు
- సెల్‌ఫోన్ కెమెరాల మాటున బయటకు రాని మానవత్వం
- రక్తమోడుతున్న మనిషిని చూసి నిర్లక్ష్యంగా వెళ్లిన సమాజం
- "మానవత్వం ఎక్కడ?": సీపీ సాయి చైతన్య ఆవేదన
- సంచలనం రేపిన పోలీసు అధికారి వ్యాఖ్యలు

మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు

సండే స్పెషల్ SUNDAY SPECIAL



నడిరోడ్డుపై రక్తమోడుతూ విలవిలలాడిన ఓ కానిస్టేబుల్.. చుట్టూ ఉన్న వందమంది చూడటం తప్ప సాయం చేయలేకపోయారు. ఒక్కరు కూడా దగ్గరికి వెళ్లి ప్రాణం కాపాడేందుకు ముందుకు రాలేదు. కత్తిపోట్లతో పడిపోతున్న ప్రమోద్ పక్కనున్న వారు ఆదుకుంటారని ఆశగా ఎదురుచూశాడు. కానీ ఆపదలో ఉన్న మనిషికి ఆపన్న హస్తం అందించడంలో సమాజం విఫలమైందని తేలిపోయింది. మనిషి మనసులోని మానవత్వం మంట కలసిపోయిందనే చేదు వాస్తవం మరోసారి బయటపడింది.

8

• నిజామాబాద్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి



మాట్లాడుతున్న సీపీ

సీపీ సాయిచైతన్య ఆవేదన

కానిస్టేబుల్ ప్రమోద్ హత్యఘటనపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమోద్ హత్య దురదృష్టకరమని సీపీ అన్నారు. నడిరోడ్డుపై ఓ మనిషి కత్తిపోట్లకు గురై పడి ఉంటే ఏ ఒక్కరు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. దాడిని ప్రజలెవరూ అడ్డుకోలేదని, రక్తం మడుగులో పడి ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించేందుకు కూడా ఎవరు ముందుకు రాకపోవడం విచారకరమని అన్నారు. ప్రాణాలను కాపాడాల్సిన ప్రజలు సెల్‌ఫోన్లలో వీడియోలు తీస్తూ ఆనందం పొందారే తప్ప సాటి మనిషికి సాయం చేయాలని భావన ఎవరిలో కలుగలేదని, కనీసం మానవత్వం కూడా చూపించడం లేదని చెప్పారు. పోలీసుల పరిస్థితి ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని, ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని సీపీ వ్యాఖ్యానించారు. పోలీసులు తమ కుటుంబంలోని వ్యక్తిని కోల్పోయినట్లు భావిస్తున్నామని అన్నారు.



నిర్మానుష్యంగా ఉన్న నిజామాబాద్ బస్టాండ్



డిపో వద్ద నిరసన తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు

బీసీ బంద్ ప్రశాంతం

- డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- స్వచ్ఛందంగా విద్య, వ్యాపార, వాణిజ్య సంస్థల మూసివేత
- బీసీ సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో నిరసనలు
- రవాణా సౌకర్యాలు లేక ప్రయాణికుల ఇక్కట్లు
- అధిక చార్జీలు వసూలు చేసిన ప్రైవేటు వాహనదారులు

సుభాష్‌నగర్, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం బంద్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా అన్ని రంగాలు బంద్‌ను పాటించాయి. ఈ బంద్‌కు జిల్లాలోని అధికార పార్టీ కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, బీఆర్ఎస్, వామపక్షాలు, ఎంఆర్‌పీఎస్, మాలమహానాడు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించడంతో బంద్ విజయవంతంగా కొనసాగింది. బీసీ జేఏసీల ఆధ్వర్యంలో ఉదయం 4గంటల నుంచే ఆర్టీసీ డిపోల వద్ద నిరసన కార్యక్రమాలు వ్యక్తం చేశారు. నిజామాబాద్ రీజియన్‌లోని ఆరు డిపోల నుంచి ఏ ఒక్క బస్సు బయటకు వెళ్లకుండా డిపోల ఎదుట ధర్నాలు నిర్వహించారు. జిల్లాలోని వ్యాపార, విద్య, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూసిఉంచారు. విద్యాసంస్థలు కాలేజీలు, పాఠశాలలకు ముందుగానే సెలవులు ప్రకటించాయి. కొన్నిమండలాల్లో కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలు మాత్రమే తెరిచి ఉన్నాయి. వ్యాపార సంస్థలు, పెట్రోల్‌బంక్‌లు, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూయడంతో బంద్ ప్రభావం తీవ్రంగా కనిపించింది.

కదలని బస్సులు..

బీసీ బంద్ నేపథ్యంలో నిజామాబాద్ రీజియన్‌లోని ఆరు డిపోల నుంచి బస్సులు బయటకు వెళ్లలేదు. డిపోల ఎదుట బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టడంతో బస్సులు డిపోలోకే పరిమితమయ్యాయి. నిజామాబాద్ రీజియన్‌లోని నిజామాబాద్ డిపో-1, డిపో-2, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, కామారెడ్డి డిపోలలోని సుమారు 580 బస్సులు డిపోలకే పరిమితయ్యాయి. సాయంత్రం వరకు బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎలాగైనా ఇంటికి వెళ్లాలని బేరాలు ఆడి ఆటోలలో ప్రయాణించారు.

పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టం తేవాలి: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. జిల్లాకేంద్రంలోని నిజామాబాద్ డిపో-1 ఎదుట బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్‌గౌడ్, ఓబీసీ అధ్యక్షుడు నరేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంచరెడ్డి చరణ్, అద్విత్, తదితరులు పాల్గొన్నారు. అలాగే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. నగరంలోని ప్రధాన వీధులగుండా నాయకులు తిరుగుతూ తెరిచి ఉన్న వ్యాపార సంస్థలను మూసి వేయించారు. అనంతరం నగరంలోని ధర్నాచౌక్‌కు చేరుకొని దీక్ష నిర్వహించారు. టీడీపీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం న్యాయమైన రిజర్వేషన్లను అమలు చేయాలని నిరసన తెలిపారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

కేంద్రప్రభుత్వం వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనంచేశారు. బీసీ సంఘాల జేఏసీ బంద్ పిలుపుమేరకు బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించింది. మహిళాసంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బనిలత, నాయకులు అనిల్, రాజేందర్, మురళి, సంజయ్, సయ్యద్, నాగయ్య, అనిల్, రాధా బాయి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో..

నిజామాబాద్ డిపో-1, 2 ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 4గంటల నుంచే బస్సులను బయటకు రాకుండా డిపోఎదుటధర్నా నిర్వహించారు. బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, పోల్కం గంగాకిషన్, కరిపె రవీందర్, వినోద్, దేవేందర్, శంకర్, అజయ్, విజయ్, చంద్రకాంత్, బసవరాజు, కోడూరు స్వామి, బాలన్న, చైతన్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ కుల సంఘాల జేఏసీకి మద్దతుగా సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ ఆధ్వర్యంలో డిపో ఎదుట నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సుధాకర్, కిషన్, గోదావరి, సంధ్యారాణి, గణేష్, విఠల్, లింగం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అధికార లాంఛనాలతో కన్నీటి వీడ్కోలు..



నివాళులర్పిస్తున్న ఐజీ



అంతిమయాత్రలో..

- అశ్రునయనాల మధ్య ప్రమోద్ అంతిమ యాత్ర
- పాడె మోసిన సీపీ సాయిచైతన్య
- పూర్తయిన కానిస్టేబుల్ అంత్యక్రియలు
- ఉదయం నుంచి ప్రమోద్ ఇంటి వద్దే పోలీస్ కమిషనర్

నిజామాబాద్,అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రౌడీ షీటర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించే క్రమంలో కత్తిపోట్లకు గురై మృతి చెందిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ముగిసాయి. శుక్రవారం రాత్రి వినాయక్‌నగర్ ప్రాంతంలో పాత నేరస్థుడు రియాజ్‌ను తన బైక్‌పై తరలించే క్రమంలో పెనుగులాటలో కత్తిపోట్లకు గురై మృతిచెందిన కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియలు నగరంలోని కంఠేశ్వర్ న్యూ బ్యాంక్ కాలనీ నుంచి ప్రారంభమై గూపన్‌పల్లి శ్మశాన వాటికలో అధికార లాంఛనాలతో ముగిశాయి. పెద్దసంఖ్యలో ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, సీపీ సాయి చైతన్యలు ప్రమోద్ మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐజీ ప్రమోద్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు, తోటి పోలీస్ సిబ్బంది రోదనలతో ఆ ప్రాంతమంతా విషాదంగా మారింది. పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సీపీ సాయిచైతన్య, అదనపు డీసీపీ బస్వారెడ్డి అంతిమ యాత్రలో

మిగతా 8వ పేజీలో..



ప్రమోద్ అంతిమ యాత్రలో పాడె మోస్తున్న సీపీ సాయిచైతన్య

6వ టౌన్ పరిధిలో రియాజ్..

నిజామాబాద్ ఆరో టౌన్ పరిధిలో నిందితుడు రియాజ్ ఉన్నట్లు పోలీసులకు ప్రాథమిక సమాచారం అందింది. దీంతో శనివారం రాత్రి ఆరో టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. నిందితుడు రియాజ్ ఉపయోగించిన బైక్ స్థానిక కెనాల్ సమీపంలో లభించింది. దీంతో కెనాల్‌లో నుంచి దూకి నిందితుడు పారిపోయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. డ్రోన్‌ల సాయంతో నిందితుడి కోసం జల్లెడ పడుతున్నారు.

రియాజ్‌ను పట్టుకునేందుకు ఎనిమిది బృందాలు

- కానిస్టేబుల్ హత్య ఘటనపై సీఎం సీరియస్
- నిందితుడిని త్వరలోనే పట్టుకుంటాం: ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, సీపీ సాయిచైతన్య

8

కానిస్టేబుల్ హత్యను ఖండించిన ఎంపీ అర్వింద్

8

కానిస్టేబుల్ మృతి పట్ల పలువురి సంతాపం

ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

- హౌజింగ్ పీడీ పవన్‌కుమార్

జక్రాన్‌పల్లి, అక్టోబరు18(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని హౌజింగ్ పీడీ పవన్ కుమార్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 327 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కాగా ఇందులో 36 ఇళ్లు పూర్తయ్యాయని, వివిధదశల్ల ఉన్న ఇళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. సమావేశంలో ఎంపీడీవో సతీష్ కుమార్, ఎంపీవో యూసుఫ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి

మోపాల్, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు ఇబ్బందులు పెట్టొద్దని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి సూచించారు. శనివారం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు అమ్ముకొని మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రెటరీ అపర్ణ, డైరెక్టర్ మల్లేష్, మాస్టర్ శంకర్, మెప్మాసభ్యులు, మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గంగారెడ్డి

ఆయిల్‌పామ్ సాగు పెంచాలి

- లక్ష్య సాధనలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్‌పామ్ సాగు జరిగేలా అంకిత భావంతో కృషిచేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగుచేయాలని లక్ష్యంకాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, ఆయిల్‌పామ్ నర్సరీని నిర్వహిస్తున్న ప్రీ-యునిక్ కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా వివరాలు అడిగీ తెలుసుకున్నారు. లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్న క్లస్టర్ల అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో విఫలమవుతున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె.గోవిందు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్రీనివాస్, ప్రీయూనిక్ కంపెనీ ప్రతినిధులు, ఆయా క్లస్టర్ల ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ధాన్యం కొనుగోళ్లు షురూ

- 120 కేంద్రాలకు రైస్‌మిల్‌ల అలాట్‌మెంట్

నందిపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. వరి ధాన్యం కేంద్రాలకు రైస్‌మిల్లలను అలాట్‌మెంట్ చేయడంతో హమాలీలు తూకం వేయడంలో బిజీ అయ్యారు. తూకం వేసిన ధాన్యాన్ని లారీల్లో లోడ్‌చేసి రైస్‌మిల్లకు తరలిస్తున్నారు. అవసరమైన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినా రైస్‌మిల్లుల అలాట్‌మెంట్ లేకపోవడంతో కొనుగోళ్లు జరగకపోవడంపై ఈనెల 16న 'ఆంధ్రజ్యోతి' మినీలో 'కేంద్రాలు ఫుల్.. కొనుగోళ్లు నిల్' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దీనికి స్పందించిన జిల్లా అధికారులు 677 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా, అత్యవసరం ఉన్న 120 కేంద్రాలకు రైస్‌మిల్‌లను అలాట్‌మెంట్ చేశారు. అందులో పీఏసీఎస్‌లు 90ఉండగా, ఐకేపీ కేంద్రాలు 30వరకు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రైస్‌మిల్‌లను కేటాయించిన తడవుగా ఆయా వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను అమాలీలు తూకం వేయడం ప్రారంభించారు. ఈ పాటికే పలు లారీల్లో ధాన్యం సంచులను రైస్‌మిల్‌కు తరలించారు. దింతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ధాన్యం సంచులను లోడ్ చేస్తున్న హమాలీలు

పండుగ తర్వాతే పుంజుకోనున్న కొనుగోళ్లు

జిల్లాలో అధికారులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్‌మిల్లు అలాట్‌మెంట్ చేసినా దీపావళి పండుగ తర్వతే కొనుగోళ్లు పుంజుకోనున్నాయి. పూర్తి స్థాయిలో వరి ధాన్యం కొనుగోళ్లు జరగాలంటే మరో నాలుగు రోజులు ఆగాల్సిందేనని తెలుస్తోంది. ఇప్పటికే అలాట్‌మెంట్ చేసిన నగం రైస్‌మిల్లుల పరిస్థితీ అంతే.



కార్యాలయం వద్ద మద్యం టెండరు దారులతో సందడి

కిక్కు లేని మద్యం టెండర్లు

- ఆసక్తి చూపని లిక్కర్ వ్యాపారులు
- గత టెండర్లతో పోలిస్తే వెయ్యికి పైగా తక్కువగా దరఖాస్తులు
- రూ.3లక్షల ఫీజు పెంచడంతో వెనక్కి తగ్గిన ఔత్సాహికులు
- అర్ధరాత్రి వరకు కొనసాగిన దరఖాస్తుల నమోదు
- చివరి రోజు దరఖాస్తులు అంతంత మాత్రమే

సుభాష్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మద్యం టెండర్లపై దరఖాస్తుదారులు ఆసక్తి చూపలేదు. గత టెండర్లతో పోలిస్తే దరఖాస్తులు ఎక్కువ మొత్తంలో నమోదు కాలేదు. గత టెండర్లలో 2లక్షల డీడీ చెల్లింపు ఉండటంతో దరఖాస్తులు భారీసంఖ్యలో నమోదయ్యాయి. చివరి ఒక్కరోజే 2045 దరఖాస్తులు నమోదు అయ్యాయి. ఇందులో నిజామాబాద్ స్టేషన్‌పరిధిలోనే 1518 దరఖాస్తులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం రూ.3లక్షల ఫీజు పెంచడంతో దరఖాస్తుదారులు ఆసక్తి చూపడంలేదు. రాత్రి 8గంటల వరకు కేవలం 2624 దరఖాస్తులు మాత్రమే నమోదయ్యాయి. చాలన్‌లు ఎక్కువ మొత్తంలో తీసుకున్నారని అధికారులు చెబుతున్నా దరఖాస్తుదారులు ఏ మద్యం షాపునకు వేయాలో ఆలోచిస్తున్నారు. తక్కువ మొత్తంలో నమోదు అయ్యే మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేయాలని అర్ధరాత్రి వరకు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. చివరిరోజు నిజామాబాద్ ఎస్‌హెచ్‌వో స్టేషన్‌పరిధిలో కేవలం 300లకుపైగా మాత్రమే దరఖాస్తులు నమోదయ్యాయి. గతంలో 1500లకు పైగా దరఖాస్తులు నమోదు కాగా, ప్రస్తుతం వెయ్యి దాటే పరిస్థితి కూడా కనపడటం లేదు. మిగతా స్టేషన్ల పరిస్థితి కూడా అంతంతే ఉంది. ఎక్సైజ్ అధికారులు 5వేల టార్గెట్‌గా నిర్ణయించుకున్న 3వేల దరఖాస్తులు దాటడం కూడా గగనంగా మారింది. గతంలో భారీగా డిమాండ్ ఉన్న షాపులను రెండుగా చేయడంతో వాటికి కూడా ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు నమోదు కాలేదు. నగరంలోని మానిక్‌భండార్, మోపాల్ షాపులకు గత టెండర్లలో భారీగా దరఖాస్తులు నమోదు అయ్యాయి. అత్యధికంగా మానిక్‌భండార్ షాపునకు మిగతా 8వ పేజీలో

క్రైం సమాచారం

మనోహరాబాద్ శివాలయంలో చోరీ



పూజారిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న పోలీసులు

జక్రాన్‌పల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మనోహరాబాద్ గ్రామంలోని శివాలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శివాలయం తాళాలు పగుల గొట్టి ఆలయంలో ఉన్న వెండి ఉత్సవ విగ్రహం, హుండీ తాళం పగుల గొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లారన్నారు. అనంతరం పడకల్‌లోని బ్రహ్మంగారి ఆలయం కూడా చోరీకి యత్నించారు. చింతలూర్‌లో ఒకరికి చెందిన ఆవును గుర్తు తెలియని దుండగులు ఎత్తికెళ్ళినట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని ఏఎస్సై శంకర్, పోలీస్‌లు పరిశీలించి పూజారి దొండి ప్రకాష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్లూస్ టీం సభ్యులు వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో ఒకరి మృతి



మృతి చెందిన రాజయ్య

లింగంపేట, అక్టోబర్ 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భవానిపేటకు చెందిన బ్యాగరి రాజయ్య(52) చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు అతని చెల్లెలు గైని లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎ స్సై దీపక్‌కుమార్ తెలిపారు. ఈ నెల 16న తన వ్యవసాయ పొలం పక్కన ఉన్న వాగులో కరెంట్ షాక్‌తో చేపలను పట్టేందుకు ప్రయత్నించగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు అతనికి తగిలి చెరువులో పడి మృతి చెందినట్లు వారు తెలిపారు. శనివారం గ్రామస్తులు చూసి రాజ య్య చెల్లెలు లక్ష్మికి తెలియజేయగా వచ్చి పిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య గతంలోనే చనిపోయిందని, అతనికి పిల్లలు లేరని ఆయన తెలియజేవారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

కామారెడ్డిటౌన్,అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్టేషన్‌రోడ్డులో శనివారం లారీ ఢీకొని మేడిచర్ల జనార్ధన్(73) మృతి చెందాడని పట్టణ సీఐ నరహరి తెలిపారు. ఉదయం స్కూటీ మీద పని కోసం బయటకు వెళ్లి తిరిగి ఇంటికి తిరిగి వస్తుండగా పోలీసుస్టేషన్ ముందరకు రాగానే లారీ డ్రైవర్ అలీముద్దిన్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి జనార్ధన్ స్కూటిని ఢీకొట్టడంతో తీవ్రగాయాలపాలయ్యాడని తెలి పారు. వెంటనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్‌లు పరీక్షించి మృతిచెందాడని తెలిపారు. మృతుని భార్య వకుళారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు



బాన్సువాడ శివారులో ఫుట్‌పాత్‌పై ఎక్కిన బస్సు

బాన్సువాడ టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ - ఎల్లారెడ్డి బస్సు శనివారం పట్టణ శివారులో అదుపు తప్పి ఫుట్‌పాత్ పైకి వెళ్లింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 12 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే గాయపడ్డ వారిని చికిత్స కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

నవీపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఫకీరాబాద్‌లో శనివారం పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకోవడం జరిగిందని ఎస్‌ఐ తిరుపతి తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.32,340 నగదుతో పాటు నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎక్కడైన పేకాట ఆడినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

పేకాట ఆడితే కఠిన చర్యలు

బోధన్,అక్టోబరు18(ఆంధ్రజ్యోతి): పేకాట ఆడిన, నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని బోధన్ రూరల్ ఎస్‌ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. శనివారం జాడిజమాల్‌పూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, పేకాట స్థావరం వద్ద రూ.6,020లను స్వాధీనం చేసుకున్నామన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఎవరు పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకోవద్దన్నారు. పేకాట ఆడిన, నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాఠశాలలో నాగుపాము కలకలం

జక్రాన్‌పల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మనోహరాబాద్ పాఠశాలలో శనివారం నాగుపాము రావడం కలకలం లేపింది. పామును చూసిన విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. పాము వరండా మీదుగా వచ్చి తరగతి గదు లలోకి రావడంతో పామును చూసిన విద్యార్థులు భయాందోళనకు గుర య్యారు. ఉపాధ్యాయులు గ్రామస్థులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి పామును చంపివేశారు. దీంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.

పురుగుల మందు తాగి మాజీ ఎంపీటీసీ మృతి



లక్ష్మి(ఫైల్)

ఇందల్వాయి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తిర్మన్‌పల్లి గ్రామా నికి చెందిన మాజీ ఎంపీటీసీ జంగిడి లక్ష్మి పది రోజుల క్రితం పురుగుల మందు తాగడంతో ఆమె ప్రవర్తనను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక నిజామాబాద్ ప్రభుత్వ జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. రెండు రోజులుగా చికిత్స పొందుతున్న మా జీ ఎంపీటీసీ జంగిడి లక్ష్మి శనివారం అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందిందని ఎస్సై సందీప్ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉం దని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

కానిస్టేబుల్ చిత్రపటానికి నివాళి

నవీపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్‌లో శుక్రవారం రాత్రి దొంగ చేతిలో హత్యకు గురైన కానిస్టేబుల్ ప్రమోద్ చిత్రపటానికి మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక యూత్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో ప్రమోద్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. నిందితుడు షేక్ రియాజ్‌ను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

బంద్ ప్రశాంతం

ఆర్మూర్ టౌన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తు నిర్వహించిన బంద్ శనివారం ఆర్మూర్‌లో విజయవంతం అయింది. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల నాయకులు బంద్‌కు పూర్తి మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, మార చంద్రమోహన్, అయ్యప్ప శీను, ఖాందేష్ శ్రీనివాస్, కోల వెంకటేష్, బీజేపీ నా యకులు కలిగోట గంగాధర్, పోల్కం వేణు, మందుల బాలు, పాలెపు రాజు, సీపీఐఎంఎల్ నాయకులు వి.ప్రభాకర్, దేవరాం, ముత్తెన్న, బీఆర్ఎస్ నాయకులు సుంకరి రవి, నర్మె నవీన్, మీరా శ్రావణ్, జన్నపల్లి రంజిత్, ఎంఆర్‌పీఎస్ నాయకులు కనక ప్రమోద్, పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి, పోతంగల్ మండలాల్లో అఖిల పక్షాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతమైంది. వ్యాపార సంస్థలు, పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఆర్టీసీ బస్సులు సైతం నడపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొట్టం మనోహర్, షాహీద్, బర్ల మధు, కేశ వీరేశం, ఏఎంసీ చైర్మన్ హన్మంత్, శంకర్, విఠల్, చాంద్ పాషా, హన్మంత్ రావు, విండో అధ్యక్షులు కూచి సిద్దు, బీఆర్ఎస్ నాయకులు రవి, సంతోష్, గంగాప్రసాద్, గౌతం, సీపీఐ నాయకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ సంపూర్ణంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఎం, తదితర పార్టీలకు చెందిన నాయకులు బంద్‌లో పాల్గొన్నారు.

వర్ని: మండలంలో శనివారం చేపట్టిన బీసీ బంద్ జయప్రదమైంది. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎంలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండలంలో శనివారం అఖిల పక్షాల ఆధ్వర్యంలో చేప ట్టిన తెలంగాణ బంద్ విజయవంతమైంది. వ్యాపార సంస్థలు, పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఆర్టీసీ బస్సులు సైతం నడపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బంజ కామప్ప, కంచరి శ్రీనివాస్, రత్నాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పురం శేఖర్, బీఆర్ఎస్ నాయకులు కొండెంగల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, బీజేపీ నాయకులు కందగట్ల రాంచందర్, అభినవ్, లక్ష్మణ్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది ఉదయం నుంచి వ్యాపార సంస్థలు మూసివున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు బ్యాంక్‌లు సైతం మూసి ఉంచారు. మండలకేంద్రంతో పాటు అమీర్ నగర్, హసా కొత్తూర్ గ్రామాల్లో బంద్ ప్రశాంతంగా జరిగింది.

భీమ్‌గల్: మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, బీజేపీ నాయకులు బందుకు మద్దతుగా బం దులో పాల్గొన్నారు. వ్యాపారులు, ప్రైవేట్ పాఠ శాలలు మూసి ఉంచారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రుద్రూరు: మండలంలో ప్రశాంతంగా జరిగింది. దుకాణాలు, వ్యాపార సముదాయాలను స్వచ్ఛందంగా మూసి ఉంచారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసి ఉంచారు.

సాలూర: మండలంలో వ్యాపార సముదాయాల వారు పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించారు. పార్టీల నాయకులు కులమతాలకు అతీతంగా బంద్ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బంద్ ప్రశాంతంగా సాగింది.

మోపాల్: శనివారం మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాల్లో ప్రశాంతంగా సాగింది.



సారంగపూర్‌లో బంద్‌ను పాటిస్తూ బయటకు వస్తున్న విద్యార్థులు

మోపాల్ మండలంలోని బోర్గాం(పి), రాణాకుర్దు, మోపాల్, సిర్పూర్, న్యాల్‌కల్, మంచిప్ప, నర్సింగ్‌పల్లి, కులాస్‌పూర్, కంజర్, బాడ్సి తదితర గ్రామాల్లో బంద్ ప్రశాంతంగా జరిగింది. నిజామాబాద్ రూరల్ మండలంలోని ఆయా గ్రామాల్లో బీసీ కులస్తులు గ్రామాల్లో తిరుగుతూ వ్యాపార వాణిజ్య సంస్థలను, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేయించారు.

ధర్పల్లి: మండలంలో బంద్ విజయవంతమైంది. అన్ని పార్టీలకు చెందిన నాయకులు బంద్‌లో పాల్గొన్నారు. ఉదయం నుంచే మండల కేంద్రంలో బంద్ ప్రభావం కనిపించింది. మొత్తం మీద బంద్ విజయవంతమైంది.

ఇందల్వాయి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పన కొరకు శనివారం తలపెట్టిన బీసీ బందును విజయవంతం చేశారు. మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు.

ప్రతిపక్ష పార్టీల ర్యాలీ...

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకే తలపెట్టిన బీసీ బందు కార్యక్రమంలో బిజెపి టీఆర్ఎస్ పార్టీలు పార్టీల నాయకులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆటంకం కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, రాజన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిలివేరి గంగాదాస్, సీనియర్ నాయకులు పాశం కుమార్, రఘు, మాజీ ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, బైరయ్య తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలో విజయవంతం అయ్యింది. శనివారం ఉదయం నుంచి బీసీ జాక్ నాయకులు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ రూరల్ అధ్యక్షుడు బండారి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి శోభన్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఆసిఫ్, దిగంబర్ పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో మూసి ఉంచిన దుకాణాలు



భీమ్‌గల్‌లో బంద్ నిర్వహిస్తున్న నాయకులు



కోటగిరిలో నిరసన వ్యక్తం చేస్తున్న అఖిల పక్షం నాయకులు



రుద్రూర్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు



బంద్‌కు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులు



సిరికొండలో ధర్నా చేస్తున్న అఖిల పక్ష పార్టీల నాయకులు

వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం



పిప్రిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్



పచ్చలనడ్కుడలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

ఆర్మూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రైతులు తాము పండించిన మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని పిప్రి సొసైటీ చైర్మన్ హేమంత్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం పిప్రిలో శనివారం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు మక్కలను దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గుండా లింగన్న, డైరెక్టర్లు ఇజాఫ్ మహేష్, సంజయ్, ఏఈవో నిషికాంత్, సీఈవో హన్మాండ్లు, మాజీ సర్పంచ్ ఆసపురం శ్రీనివాసరెడ్డి, చిన్న బోజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోమ భూమరెడ్డి, వీడీసీ సభ్యులు నర్సారెడ్డి, శ్రీనివాస్, సంజీవ్, రైతులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ రూరల్: మండంలోని చేంగల్ గ్రామంలో శనివారం భీమ్‌గల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ షబ్బీర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నర్సయ్య, కార్యదర్శి ర వీందర్, ఏఎంసీ డైరెక్టర్ జీవన్, ఏవో లావణ్య పాల్గొన్నారు.

ఆలూర్: మండల కేంద్రంలోని ఆలూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం సొసైటీ వైస్ చైర్మన్ రాజేశ్వర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దేగాం ప్రమోద్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ రమేష్, ఎంపీడీవో గంగాధర్, వ్యవసాయశాఖ అధికారి రాంబాబు, సీఈవో మల్లేష్, విడిసి అధ్యక్షులు సూర్య, విడిసి సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

పెర్కిట్‌లో..

ఆర్మూర్ టౌన్: పట్టణంతో పాటు పెర్కిట్‌లో మెప్మా ఆధ్వర్యంలో శనివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీవో రాజలింగం, అనురాధ, అన్నపూర్ణ, నాగరాణి, జమున, విజయలక్ష్మి, అనూష, రైతులు పాల గంగాధర్, కలిగోట్ గంగాధర్, బండి పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

పచ్చల నడ్కుడలో..

వేల్పూర్ : పచ్చల నడ్కుడ సొసైటీలో శనివారం మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ చంద్రకాంత్‌తో కలిసి సొసైటీ చైర్మన్ లింబారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి రాజు, ఏఈవో మౌనిక, సొసైటీ సీఈవో మోహిద్ పాషా, సొసైటీ డైరెక్టర్ తలారి శేఖర్, టక్కురి గంగాధర్, అంకం నాగమల్లేష్, కొమ్ముల రాజన్న, నర్సారెడ్డి, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తహసీల్దార్ వెంకట రమణ కోరారు. శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని మోకన్‌పల్లి, మహంతం, కమలాపూర్, నవీపేట, జన్నేపల్లి, గాంధీనగర్, కోస్లీ, పోతంగల్, సిరన్‌పల్లి, నాళేశ్వర్‌లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, సుధాకర్, మోస్రా సాయిరెడ్డి, భగవాన్, సంజీవ రెడ్డి, రాము, మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, మాధవి, ఏవో నవీన్ కుమార్, ఏపీఎం మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో కల్లు లొల్లి

● ఊరు బయట అమ్మకాలు

మోపాల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని న్యాల్‌కల్ గ్రామంలో గౌడ కులస్థులకు గ్రామాభివృద్ధి కమిటీ పెద్దలకు మధ్య జరుగుతున్న కల్లు లొల్లి మండలంలో చర్చనీయాంశమైం ది. గ్రామాభివృద్ధి కమిటీకి 14లక్షల 60వేల రూపాయలు ఇస్తూ కల్లు సీసా ధర రూ.10 ఉండాలని గ్రామాభివృద్ధి కమిటీ పెద్దలు నిర్ణయించారు. గౌడ కులస్థులు 14లక్షల 60వేలు ఇస్తాము కల్లుసీసా ధర మాత్రం రూ.12లకు అమ్ముతామని తెలపడంతో ఈ ఇద్దరి మధ్య రాజీకుదరకపోవడంతో కల్లు దుకాణాన్ని బంద్ చేయించారు. గౌడ కులస్తులు తప్పని సరి పరిస్థితుల్లో కల్లు అమ్మకాలను ఊరుబయట ఉన్న ఎల్లమ్మగుడి వద్ద కొనసాగిస్తున్నారు. దీనిని వీడీసీ పెద్దలు సీరియస్‌గా తీసుకొని వీడీసీ పెద్దలందరూ తర్జనభర్జనలో పడ్డారు. కల్లు అమ్మకాలను ఆపివేయాలని గౌడ కులస్తులు నిర్ణయించుకున్నారు. గ్రామాల్లో కల్లు బంద్ చేస్తే చాలా మంది అయోమయంలో పడతారని ఉద్దేశంతో కల్లు అమ్మకాలను ఊరు బయట కొనసాగిస్తున్నామని గౌడ కులస్థులు పేర్కొన్నారు. కల్లు ఎక్కడ అమ్మిన గ్రామస్థులు అక్కడికి వెళ్లి తీసుకొచ్చుకుంటున్నారు. దీంతో వీడీసీ పెద్దలు ఏం చేయాలో ఆలోచనలో పడ్డారు. వీడీసీ పెద్దలు ఒకరినొకరు వాట్సాప్‌లలో చాటింగ్ చేసుకుంటూ ఏం చేయాలో ఆలోచిస్తున్నారు. గత ఏడాది అమ్మిన వ్యక్తి వీడీసీకి 5లక్షలకు పైగా బాకీ పడ్డాడు. ఇప్పుడు తాను వీడీసీకి 14లక్షల 60 వేలు ఇస్తూ కల్లు అమ్మకాలను యథావిధిగా కొనసాగిస్తామని వీడీసీ పెద్దలకు వివరించారు. న్యాల్‌కల్‌లో జరుగుతున్న కల్లు లొల్లి అధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉందని చుట్టుపక్కల గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

రిజర్వేషన్లు కొనసాగించాలి

డొంకేశ్వర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం బంద్‌ను పాటించారు. అనంతరం నాయకులు ఎంపీడీవో కార్యాలయంలో బీసీ రిజర్వేషన్లు కొనసాగించాలని కోరుతూ ఎంపీఓ ప్రవీణ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి పక్కనే మేకల క్రయ, విక్రయాలు



నవీపేటలో రహదారి పక్కన మేకల విక్రయాల దృశ్యం

నవీపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రతి శనివారం జరిగే మేకల సంత సందర్భంగా పలువురు వ్యాపారులు ప్రధాన రహదారి పక్కనే మేకల క్రయ, విక్రయాలు నిర్వహించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం అంతరాయం కలుగుతుంది. సంత లోపలి భాగంలో మేకల క్రయ, విక్రయాలు జరగాల్సి ఉండగా కొందరు వ్యాపారులు స్థానిక ఎంఈవో ఆఫీస్ ముందు, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో మేకల క్రయ, విక్రయాలు జరుపుతున్నారు. దీంతో నిజామాబాద్ నుంచి బాసర వైపు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్‌ను వివరణ కోరగా రోడ్డు పక్కన మేకల క్రయ. విక్రయాలు జరపకుండా పంచాయతీ సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

ఎడపల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలోని రాణా కలాన్ గ్రామ శివారులో శుక్రవారం రాత్రి పాల్ద శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దుండగులు ధ్వంసం చేశారు. ఉదయం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన శ్రీనివాస్ రెడ్డికి ధ్వంసం అయిన విద్యుత్ నియంత్రిక కనిపించడంతో వెంటనే ఆయన విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో విద్యుత్ అధికారులు పోలీసులకు సమాచారం అందించగా ఎడపల్లి ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకుని వివ రాలు సేకరించారు. విద్యుత్ నియంత్రికను ధ్వంసం చేసి అందులో ఉన్న కాపర్ వైరు దొంగిలించారు. ఇలా ప్రతీ నెలకోసారి మండలంలో ఏదో ఒక చోట విద్యుత్ నియంత్రికలను ధ్వంసం చేసి లోపల ఉన్న కాపర్ వైరును దొంగిలిస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు వారిని పట్టుకున్న దాఖలాలు లేవని రైతులు ఆరోపిస్తున్నారు. ఇక ముందు ఇలా జరుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అధికారులను రైతులు కోరుతున్నారు.

మోతె, రామన్నపేట్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మోతెలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేల్పూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం మోతె, రామన్నపేట్ గ్రామాలలో శనివారం లబ్ధి దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ చెక్కుల మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి సునీల్ కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డిలకు లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భగవన్‌దాస్, సురేష్, రాజేందర్, రాజేశ్వర్, రవికాంత్, మధన్, శోభన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, హరీష్ గౌడ్, లింబారెడ్డి, భువనేశ్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కూలీలకు నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

సిరికొండ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లకు ఉపాధీ హామీ పథకం నిధులు త్వరగా వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలిన పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులను డీఆర్‌డీవో పీడీ సాయగౌడ్ ఆదేశించారు. మహాత్మగాందీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగిన ఎనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశానికి డీఆర్‌డీవో పీడీ, సీఈవో సాయగౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారం పది రోజులుగా 30 గ్రామాల్లో జరిగిన సామాజిక తనిఖీ నివేదికలను డీఆర్‌పీలు చదివి వినిపించారు. ఇందులో జరిగిన తప్పువులపై రిమార్కులను డీఆర్‌డీవో పీడీ, సహాయక విజిలెన్స్ అధికారి నారాయణ నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా సాయగౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఇస్తున్న ఐదు లక్షల నిధుల్లో ఉపాధి హామీ పథకం నిధులు ఉన్నందున వాటికిచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం బిల్లులు చేయాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయంలో వరి కోతపై సమావేశం



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీకాంత్

వేల్పూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల తహసీల్దార్ కార్యా లయంలో తహసీల్దార్ శ్రీకాంత్ అధ్యక్షతన వరి కోతలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హార్వెస్టర్ యజ మానులకు ప్రభుత్వం ఇచ్చిన సూచనలను తప్పకుండా పాటించాలని తహసీల్దార్ శ్రీకాంత్ వివరించారు. ఈ సమా వేశంలో వరి కోత మిషన్ యజ మానులు, అగ్రికల్చర్, ఐకేపీ, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ అధికారుల పొలంబాట



లింగారెడ్డిపేటలో పొలంబాటలో పాల్గొన్న విద్యుత్ అధికారులు

ఎల్లారెడ్డి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకే రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి విద్యుత్ డీఈ విజయసారథి తెలిపారు. శనివారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధి లోని లింగారెడ్డిపేట్ శివారు ప్రాంతంలో విద్యుత్ అధికారులు రైతు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. రైతులకు వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ సమస్యలు వస్తే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారమివ్వాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు మరమ్మతులు చేయకూడదన్నారు. ఏఈ వెంకటస్వామి, లైన్‌మెన్ బాలకిషన్, అసిస్టెంట్ లైన్‌మెన్ ఇస్మాయిల్, రైతులు పాల్గొన్నారు.

30 మందికి జరిమానాలు

బీర్కూర్, అక్టోబరు 18, (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలకేంద్రంలోని మంజీరా నదికి వెళ్లే రహదారిలో శనివారం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. రోడ్డు నిబంధనలు పాటించని 30 మంది వాహన చోదకులకు జరిమానాలు విధించారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై మహేందర్ సూచించారు.

షూటింగ్ కేంద్రంగా నాగన్న బావి



నాగన్నబావి వద్ద డాన్స్ చేస్తున్న యువతి

లింగంపేట, అక్టోబర్ 18, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని చారిత్రక నాగన్నబావి (మెట్లబావి) షూటింగ్ కేంద్రంగా మారింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఈ బావిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో బావి అందాలను చూసేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే ఇక్కడ ప్రైవేట్ అల్బమ్స్ చిత్రీకరణకు, ఇతర ఫొటోషూట్‌లు అధికంగా జరుగుతున్నాయి. శనివారం ఓ ప్రైవేట్ సాంగ్ చిత్రీకరణలో బాగంగా క్లాసికల్ డ్యాన్స్‌కు సంబంధించి షూటింగ్ బావి వద్ద నిర్వహించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహమ్మద్‌నగర్, అక్టోబరు 18, (ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీ చేయకూడదన్న నిబంధనను ఎత్తివేస్తూ జీవో విడుదల చేయడం సంతోషకరమన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కామారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు బానోత్ లోక్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రమావత్ గోపిసింగ్, సాయాగౌడ్, ప్రకాష్ పాల్గొన్నారు.

హీమోఫిలియాపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న డాక్టర్ నందకుమార్

సుభాష్‌నగర్, అక్టోబరు 18, (ఆంధ్రజ్యోతి): అన్ని వ్యాధులలాగే హీమోఫిలియా కూడా ఒక వ్యాధి అని ప్రముఖ దంత వైద్య నిపుణులు నందకుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో శనివారం హీమోఫిలియా చాప్టర్-8 డిస్ట్రిబ్యూషన్, ఫ్యాక్టర్ వేస్ట్ టెస్ట్, సెల్ఫ్ ఇన్ఫ్యూజన్ ఆఫ్ కాన్సన్‌ట్రేట్స్ శిబిరాన్ని హీమోఫిలియా సొసైటీ నిజామాబాద్, ఇంటాస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. హీమోఫిలియా బారిన పడ్డామని ఎలాంటి ఆందోళన చెందకుండా మనో ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. హీమోఫిలియా అనేది ఒక రాజవంశపు వ్యాధిగా గుర్తించారని చెప్పారు. అయితే ఈ వ్యాధి పుట్టుకతో రావడం లేదా వంశపార్యంపరంగా రావచ్చు లేదా వంశంలో లేనప్పటికీ రూపాంతరం చెందడం వల్ల కూడా రావచ్చని చెప్పారు. ఈ వ్యాధి బారిన పడితే ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. జాగ్రత్తలతో దీనిని అధిగమించవచ్చన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1500 మందికి ఈ వ్యాధి వచ్చి ఉండవచ్చని అధికారుల అంచనా అయినప్పటికీ ఈ వ్యాధిగ్రస్తులు ఉన్నవారు హిమోఫిలియా సొసైటీలో వారి పేర్లు నమోదు చేసుకోకపోవడం బాధాకరమన్నారు. స్నేహ సొసైటీ, ఇంటాస్ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అందరికీ చేరే విధంగా కృషి చేస్తున్నా నమోదు చేసుకోని వారికి అందకపోవడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. హీమోఫిలియా వ్యాధిగ్రస్తులకు సైతం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంతో పాటు పెన్షన్ ఇతరత్రా వసతులు మరియు పరికరాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం హిమోఫిలియా చాప్టర్ 8కు సంబంధించిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ మనోజ్ సాయి, డాక్టర్ ఇందు గైనకాలజిస్ట్, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, హిమోఫిలియా నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షులు విజయానందరావు, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంద్ ప్రశాంతం



నాగిరెడ్డిపేటలో రహదారిపై రాస్తారోకో దృశ్యం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన బంద్ కామారెడ్డి జిల్లాలో విజయవంతమైంది. ఉదయం నుంచి ఆర్టీసీ బస్సులు డిపోకు పరిమితమయ్యాయి. ఈ బంద్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం పార్టీలతో పాటు ఇతర పార్టీలు సైతం తమ మద్దతును ప్రకటించాయి. అన్ని పార్టీల నాయకులు దుకాణ సముదాయాలను, పాఠశాలలను, పెట్రోల్ బంక్‌లను, ఇతర వ్యాపారాలను బంద్ చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. నిజాంసాగర్‌లో నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

● నెట్‌వర్క్ ఆంధ్రజ్యోతి



బాన్సువాడలో సీపీఐ నాయకుల ర్యాలీ



పద్మాజివాడిలో..



పిట్లంలో ధర్నా చేస్తున్న బీసీ జేఏసీ నాయకులు



బీర్కూర్‌లో బీసీ నాయకుల ఆందోళన



నసురుల్లాబాద్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మద్దతు



మహమ్మద్‌నగర్‌లో బంద్ నిర్వహిస్తున్న దృశ్యం



కామారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



దోమకొండలో బైక్ ర్యాలీ దృశ్యం



నిజాంసాగర్‌లో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



లింగంపేటలో కళాశాలను మూసివేస్తున్న బీసీ నాయకులు



గాంధారిలో బంద్ నిర్వహిస్తున్న బీసీ సంఘ నాయకులు



భిక్కనూరులో బంద్‌లో పాల్గొన్న నాయకులు



తాడ్వాయిలో నినాదాలు చేస్తున్న నాయకులు

కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగితే చర్యలు

● కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరిక



కొత్తపల్లిలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

కోటగిరి,అక్టోబరు18(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. కోటగిరి మండలంలోని కొత్తపల్లి, పోతంగల్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. కొనుగోలు కేంద్రాల నుంచి పంపించిన ధాన్యం నిల్వలను తక్షణమే అన్‌లోడ్ చేసుకునేలా పకడ్బందీగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం దిగుమతి చేసుకున్న వెంటనే ట్రాక్ షీట్‌లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకోవాలన్నారు. నిర్దేశిత పరిమాణం కంటే ఎక్కువ ధాన్యం తూకం వేయకూడదని సూచించారు. ధాన్యం లోడింగ్, రవాణా కోసం రైతులు ఎవరికి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తరుగు, కోతలను అమలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు ప్రక్రియ లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా కొనసాగేలా కృషి చేయాలన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని తూకం వేయించి లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్‌మిల్లులకు పంపించాలన్నారు. రైస్‌మిల్లుల నుంచి ట్రాక్ షీట్‌లను తెప్పించి వేగంగా ట్యాబ్ ఎంట్రీలు చేయాలన్నారు. వివిధ కారణాల వల్ల క్రాప్ బుకింగ్ జాబితాలో పేర్లు లేని రైతులు వాస్తవంగా పంట సాగు చేసినట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అలాంటి రైతులకు ధ్రువీకరణ పత్రం అందించాలన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, కొత్తపల్లి విండో అధ్యక్షులు సునీల్ కుమార్ చౌదరి, తహసీల్దార్ గంగాధర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

● ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. రుద్రూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి దిగుబడి పొందాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, తహసీల్దార్ తారాబాయి, వ్యవసాయ అధికారి సాయికృష్ణ, అధికారులు ఉన్నారు.

ఆర్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో పదసంచలన్

కమ్మర్‌పల్లి,అక్టోబరు18, (ఆంధ్రజ్యోతి): కమ్మర్‌పల్లి మండలకేంద్రంలో శనివారం రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో శుక్రవారం పదసంచలన్ (కవాతు) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల మండలాలకు చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్దగల ముదిరాజ్ కల్యాణమంటపం నుంచి ఆయా మండలాలకు చెందిన సుమారు 150 ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కవాతు ప్రారంభించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా హిందువుల ఐక్యతకోసం ఈ కవాతు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మర్యాల నాగభూషణం, రుద్రమధుసుదన్, ఉట్నూర్ రాజశేఖర్, పేట గంగారెడ్డి, పసుపుల వినిత్, రవిచంద్రవర్మ, బోగ రామస్వామి, గుండోజి శ్రీకాంత్, బోండ్ల ప్రశాంత్, లక్ష్మణ్ గౌడ్, యామ శ్రీనివాస్, దాత్రిక రాజ్‌కుమార్, నల్ల గణేష్ గుప్త, శేఖర్ గౌడ్, రెంజర్ల మహేందర్, పసుపుల చంద్రమోహన్ మూడు మండలాల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో కవాతు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

మున్సిపల్ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

ఎల్లారెడ్డి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, ఏఈ వినోద్ కుమార్‌లతో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో ప్రారంభించిన రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు చెందిన పనుల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో రోడ్లు, డ్రైనేజీల వంటి నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపిన ఎమ్మెల్యే ఈ పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు.

ఇస్రో సందర్శనకు చిన్నమల్లారెడ్డి విద్యార్థినులు

కామారెడ్డిటౌన్, అక్టోబర్ 18, (ఆంధ్రజ్యోతి): ఇస్రో సందర్శనకు చిన్నమల్లారెడ్డి విద్యార్థినులు ఎంపికైనట్లు జడ్పీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి, గైడ్ టీచర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జిల్లాకేంద్రంలో ఇటీవల జిల్లా సైన్స్‌అధికారి సిద్ధిరాంరెడ్డి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్న పదో తరగతి విద్యార్థినుల కోసం ఇస్రో సైన్స్‌క్విజ్ ఏర్పాటుచేశామన్నారు. ఈ పరీక్షలో చిన్నమల్లారెడ్డి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినులు నిఖిల, రవిత్రేణిలు పాఠశాల భౌతిక, రసాయన శాస్త్ర విభాగంలో ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ) సందర్శనకు ఎంపికయ్యారు. తమ పాఠశాల విద్యార్థినులు ఇంతగొప్ప అవకాశాన్ని సాధించడం గర్వకారణమని అన్నారు.

ఇళ్ల పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

పిట్లం, బీర్కూర్, అక్టోబరు 18, (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అధికారులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పనులను పరిశీలించి వేగవంతం చేయాలని సూచించారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో 535 ఇళ్లు మంజూరు కాగా, 201 ఇళ్ల పనులు జరుగుతున్నాయని, మిగతా 334 ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు సూచనలు చేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మించకుండా ఉంటే లబ్ధిదారులకు తొలగించి, నూతనంగా కట్టుకునే వారికి అవకాశం ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్, ఎంపీడీవో రఘు, ఎంపీవో, మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

● బీర్కూర్ మండలంలో శనివారం సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేశారు. బీర్కూర్, బరంగ్‌ఎడ్గి, అన్నారం, చించొల్లి, వీరాపూర్ గ్రామాలలో ఏడు ఇళ్లకు ముగ్గు వేసినట్లు ఎంపీడీవో మహబూబ్ తెలిపారు. ఎంపీడీవో మహబూబ్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి



బరంగేడ్గిలో ఇందిరమ్మ ఇంటికి ముగ్గులు వేస్తున్న దృశ్యం

కానిస్టేబుల్‌ను హత్యచేసిన నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలి

సుభాష్‌నగర్, అక్టోబరు 18, (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతలు కాపాడే కానిస్టేబుల్‌పై దాడి చేసి హత్య చేసిన నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలని ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ శశిధర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద శనివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నిందితుడు రియాజ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంటనే నిందితుడు రియాజ్‌ను పట్టుకొని నడిరోడ్డుపై ఉరి తీయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరారు. కార్యక్రమంలో ఇందూరు జిల్లా కన్వీనర్ బాలకృష్ణ, నాయకులు దుర్గాదాస్, గోపి, కార్తిక్, చంద్ర, అఖిలేష్, బాలకృష్ణ, గోపి, శ్రేయాష్, మణికంఠ, రాజేష్, టోని, తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

మద్నూర్ మార్కెట్‌కు పండగ కళ



మద్నూర్ మార్కెట్‌లో దీపావళి సందడి

మద్నూర్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మద్నూర్‌లో దీపావళి సందర్భంగా మార్కెట్ కళకళలాడింది. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి పండగకు కావలసిన పూలు, పండ్లు, మట్టి దీపాలు, తదితర సామగ్రి కొనుగోలు చేస్తుండటంతో సందడి నెలకొంది. పాత బస్టాండ్‌లోని మార్కెట్ వినియోగ దారులతో కిట కిటలాడింది. కొత్తగా అరటిఆకులు, పూలు, స్వీట్లు, బాణసంచా దుకాణాలు వెలిశాయి. మరోవైపు పండగకు దూరప్రాంతాల్లో ఉన్నవారు స్వగ్రామాలకు చేరుకున్నారు. మహారాష్ట్రలో అతిపెద్ద పండగ దీపావళి కావడంతో అక్కడివారు జరుపుకునేలా మద్నూర్ ప్రజలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

గాలికుంటు టీకాలు వేయించాలి

జక్రాన్‌పల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ టెక్నికల్ అసిస్టెంట్ గంగాధరయ్య అన్నారు. శనివారం కేశ్‌పల్లి, కేశ్ పల్లి తండాలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఆయన వేశారు. ఈ సందర్భంగా 268 పశువులకు, 24 గేవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువైద్యాధికారిని డాక్టర్ హర్షిత తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రలు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపల్లిలో పాల్గొన్న విద్యార్థులు, తల్లులు

విద్యార్థుల్లో మార్పు రావాలి

ఇందల్వాయి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లారెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లులకు పిల్లల శారీరక మానసిక అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లలలో వచ్చే ప్రవర్తనా మార్పులు, వాటిని ఏవిధంగా సరిదిద్దాలి అనే విషయాలపై గ్రామంలోని కల్యాణ మండపంలో శనివారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీమతి స్వామి సులోచన, డీఎంతః విద్యార్థుల తల్లులు, విద్యార్థులతో మాట్లాడి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పూదరి శ్యామల, గ్రామ విద్యాకమిటీ సభ్యులు సుమారు 200 మంది విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఆరబెట్టాలి



పెద్దవాల్గోట్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ రవీందర్ రావు

సిరికొండ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కనీస తేమ వచ్చే వరకు ధాన్యాన్ని ఆరబెట్టాలని సిరికొండ తహసీల్దార్ రవీందర్‌రావు రైతులకు సూచించారు. సిరికొండ పీఏసీఎస్ నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దవాల్గోట్ గ్రామంలో శనివారం తహసీల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మాయిశ్చర్ వచ్చే వరకు ఆరబెట్టాలని కోరారు. ప్రభు త్వం ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లిస్తున్నందున రైతులు దళారులను ఆశ్రయించకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని తహసీల్దార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు చల్లెం గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాకారం రవి,డీసీసీ కార్యదర్శి ఎర్రన్న,కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ్, కిసాన్ ఖేత్ అధ్యక్షుడు నర్సారెడ్డి,పీఏసీఎస్ డైరెక్టర్లు శ్రీలతా, సంతోషరెడ్డి, రవి, గంగారెడ్డి, జాగిరపు నర్సారెడ్డి, లియాఖత్, పీఏసీఎస్ కార్యదర్శి గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మైలారంలో ..

మైలారం గ్రామంలో పీఏసీఎస్ ఏర్పాటు చేసిన కేంద్రాన్ని పీఏసీఎస్ అధ్యక్షులు చెల్లెం గంగారెడ్డి శనివారం ప్రారంభించారు.హమాలీలు రాగానే ధాన్యాన్ని తూకం వేస్తామని గంగారెడ్డి రైతులకు భరోస ఇచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, గంగవ్వ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీఏసీఎస్ కార్యదర్శి గిరిరాజ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రియాజ్‌ను పట్టుకునేందుకు 8 బృందాలు

నిజామాబాద్, అక్టోబర్ 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దొంగతనం కేసులో పాత నేరస్థుడు రియాజ్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించే క్రమంలో పెనుగులాటలో కత్తితో కానిస్టేబుల్‌పై దాడిచేసి రియాజ్ పారిపోయిన ఘటనను పోలీస్ శాఖ చాలెంజ్‌గా తీసుకుంది. రియాజ్‌ను పట్టుకునేందుకు శుక్రవారం రాత్రి నుంచే 8 బృందాలు వేట కొనసాగిస్తున్నాయి. కానిస్టేబుల్ హత్య ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. ఈ ఘటనపై డీజీ శశిధర్‌రెడ్డికి సీఎం ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సీఎం డీజీపీని ఆదేశించారు. మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉండాలని సీఎం ఆదేశించారు. ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియల్లో పాల్గొని ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. సీపీ సాయిచైతన్య కానిస్టేబుల్ ప్రమోద్ మృతిపై ఎమోషనల్ అయ్యారు. పోలీస్ శాఖ కుటుంబ సభ్యుడిని కోల్పోయిందని కుటుంబానికి సహాయంగా ఉంటామని తెలిపారు. నిందితుడిపై రూ.50 వేల రివార్డును జిల్లా పోలీస్‌శాఖ ప్రకటించింది. అతనికి సంబంధించిన సమాచారం తెలి యజేసిన వారికి రూ.50వేల రివార్డును ప్రకటిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. నిందితుడిపై రివార్డు ప్రకటన సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.



పోలీస్‌శాఖ విడుదల చేసిన ప్రకటన

సమద్ గ్యాంగ్ సభ్యుడు

24 ఏళ్ల రియాజ్ గత రెండు మూడేళ్లుగా తన నేర ప్రవృత్తిని పెంచుకుంటున్నాడు. 2023 జూన్ 1న బోధన్ కోర్టుకు వెళ్లి వస్తున్న ఆరీఫ్‌ను ఎడపల్లి వద్ద లారీతో గుద్ది తర్వాత హత్య చేసిన ఘటనలో రియాజ్ నిందితుడిగా ఉన్నాడు. ఆరీఫ్‌ను హత్య చేసిన సమద్ గ్యాంగ్‌లో సభ్యుడిగా ప్రస్తుతం రియాజ్ ఉన్నాడు. రియాజ్ మొదట ఆరీఫ్‌కు అనుచరుడిగా పనిచేశాడు. రియాజ్ నగరంలోని మహమ్మదీయ నగర్ హస్మికాలనీలో నివాసం ఉంటున్నాడు. అవసరం ఉన్నప్పుడల్లా దొంగతనాలు చేస్తుంటాడు. ఇతడిపై 2వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్‌షీట్ తోపాటు 40కి పైగాకేసులు ఉన్నాయి. చిన్నప్పటి నుంచే రియాజ్ నేరప్రవృత్తిని కలిగి ఉన్నాడు. 2023 నుంచి ఇతడిపై 2వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు అవుతున్నాయి. బైక్ దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లు, గొడవల్లో రియాజ్ నిందితుడిగా ఉన్నాడు. రియాజ్ తెలివిగా దొంగతనాలు చేస్తాడు. సెల్‌ఫోన్‌లో కేవలం వాట్సాప్‌కాల్స్‌లో మాత్రమే మాట్లాడుతాడు. ఇటీవల ఓ వ్యక్తిని రూ. 5లక్షలు ఇవ్వాలని బెదిరించినట్లు సమాచారం. శుక్రవారం కానిస్టేబుల్‌ను హత్య చేసిన ఘటన తర్వాత సెల్‌ఫోన్ ఆధారంగా క్యడ దొరుకుతాననే భయంతో ఫోన్‌లో ఘటన స్థలంలోనే పడేసి వెళ్లినట్లు తెలిసింది.

కానిస్టేబుల్ హత్యను ఖండించిన ఎంపీ అర్వింద్

నిజామాబాద్, అక్టోబర్ 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రౌడీషీటర్ రియాజ్ చేతిలో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్యకు గురైన ఘటనను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన శనివారం సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. నడిరోడ్డుపై రౌడీషీటర్ కానిస్టేబుల్‌ను హత్య చేయడం దారుణమన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో శాంతిభద్రతలు అధ్వాన్నస్థితికి చేరాయని ఎంపీ ఆరోపించారు. పోలీస్ సిబ్బందికి కూడా భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని రౌడీషీటర్లు ఏకంగా పోలీసులపై దాడులు చేస్తున్నారని ఇది ఆందోళనకరమన్నారు. కానిస్టేబుల్‌ను హత్య చేసిన రియాజ్‌ను త్వరగా పట్టుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు తలొగ్గకుండా నేరస్తుడికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

కిక్కు లేని మద్యం టెండర్లు

(5వ పేజీ తరువాయి)

110 దరఖాస్తులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం మానిక్‌భండార్ షాపును రెండుగా చేయడంతో దరఖాస్తుదారులు ఆ మద్యం దుకాణాలపై ఆసక్తి చూపలేదు. ఎన్నికల సంవత్సరం ఉన్న మద్యం దుకాణాలకు దరఖాస్తులు వేయడంలో వ్యాపారులు వెనకడుగు వేస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఆదాయం ఇంచు మించుగా సమానంగా ఉంది. గతంలో 2లక్షలు ఉంటే ప్రస్తుతం 3లక్షలు పెంచడంతో ఆదాయం మాత్రం 90 కోట్లకు పైగా ఎక్సైజ్ శాఖ ఖాతాలో జమ కానుంది.

మద్యం దుకాణాలకు భలే డిమాండ్

జిల్లావ్యాప్తంగా 102 మద్యం దుకాణాలకు టెండర్లు ఆహ్వానించగా ఇప్పటి వరకు 2,624 దరఖాస్తులు వచ్చాయి. ఇది అర్ధరాత్రి వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి తెలిపారు. 102 మద్యం షాపులలో మోర్తాడ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఏర్గట్ల మద్యం దుకాణానికి అత్యధికంగా 89 దరఖాస్తులు వచ్చాయి. వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన మద్యం దుకాణానికి 65 దరఖాస్తులు ఆలూర్ మద్యం దుకాణానికి 69 దరఖాస్తులు నమోదు అయ్యాయి.

జిల్లాకేంద్రంలోని ఆదరణ కరువు

జిల్లాకేంద్రంలోని మద్యం షాపులకు దరఖాస్తులు అంతంత మాత్రంగానే వచ్చాయి. గతంతో పోలిస్తే తక్కువగా నమోదయ్యాయి. అత్యధికంగా ఆర్ఆర్ చౌరస్తా మద్యం షాపునకు 41దరఖాస్తులు రాగా, మానిక్‌బండార్ మద్యం షాపునకు 110 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం ద్వారక నగర్‌లోని షాపు నంబరు 1కి కేవలం 3 దరఖాస్తులు, షాపునె.2కు 2 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి.

ఈనెల 23న లక్కీడ్రా

ఈనెల 23న లక్కీ డ్రాను నిర్వహించి దుకాణాలను కేటాయించనున్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రాను నిర్వహించనున్నారు.

కానిస్టేబుల్ మృతిపట్ల పలువురి సంతాపం

సుభాష్‌నగర్, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్ ప్రమోద్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. కానిస్టేబుల్ మృతిపట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైతే రౌడీమూఖలు ఈ హత్య వెనుక ఉన్నారో వారిని వెంటనే శిక్షించాలని కమిషనర్ సాయిచైతన్యను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పట్ల సానుభూతి తెలియజేస్తూనే దానికి కారకులైన వారిని శిక్షించాలని ఆదేశాలు జారీచేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

కానిస్టేబుల్ ప్రమోద్ మృతి పట్ల బీజేపీ జిల్లా అధ్యక్షుడి సంతాపం

కానిస్టేబుల్ ప్రమోద్ విధినిర్వాహణలో ఉన్న సమయంలో రియాజ్ అనే దుర్మార్గుడు కత్తితో దాడి చేయడంతో అక్కడికక్కడే ప్రమోద్ ప్రాణాలు కోల్పోవడం మనస్సును కలచివే సిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమో ద్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు సం తాపం తెలిపారు. ప్రజల రక్షణ కోసం ప్రాణా లు అర్పించిన ప్రమోద్ నిజమైన పోలీస్ వీరుడని పేర్కొన్నారు. రియాజ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాయమైపోతున్నడమ్మా.. మనిషన్నవాడు..

(5వ పేజీ తరువాయి)

నిజామాబాద్ నగరం నడిబొడ్డున గాయపడిన పోలీస్ ప్రమోద్ కొన ప్రాణంతో విలవిల్లాడుతుంటే అక్కడ ఉన్న చాలా మంది తమకేం పట్టనట్లు హడావిడిగా వెళ్లిపోయారు. డయల్ 100కు, 108 అంబులెన్సుకు ఫోన్ చేయాలన్న కనీస స్పృహ మరిచి దూరంగా నిల్చున్నారు. పైగా ప్రొఫెషనల్ వీడియో , ఫొటో గ్రాఫర్లలా సెల్ ఫోన్లకు పనిచెప్పారు. అటుగా వెళుతున్న వాహనాలు ఒక్కటి కూడా ఆపలేదంటూ సమాజంపై పౌరులకు ఎంత మేర బాధ్యత ఉందో అర్థం చేసుకోవచ్చు.

రక్షకుడి రక్షణే ప్రశ్నార్థకం

ప్రజల భద్రత కోసం రాత్రింబగళ్లు కష్టపడే పోలీసే నడిరోడ్డుపై కత్తికి బలైపోయాడు. కానీ ఆయనకు రక్షణ ఇవ్వాల్సిన సమాజమే చేతులు ఎత్తేసింది. కానిస్టేబుల్ ప్రమోద్ మరణం కేవలం పోలీస్ శాఖకే కాదు, మనిషితనానికే ఓ నల్ల మచ్చ. ఒక మనిషి రక్షణ పొందలేని పరిస్థితి సామాజిక వైఫల్యానికి నిదర్శనం. రక్షకుడికి రక్షణ లేని చోట మనిషి విలువలేమీ మిగలవు.

ఒక్కరు స్పందించినా.. బతికేవాడు

దాడి సమయంలో అక్కడ ఉన్న ఒక్కరు అయినా ముందుకు వచ్చి స్పందించి ఉంటే, కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణాలు కాపాడే వాడేమో అన్న ఆలోచన ఇప్పుడు అందరిలోనూ కలుగుతోంది. రక్తమోడుతూ రోడ్డుపై విలవిలలాడుతున్న వ్యక్తిని చూసి నిశ్శబ్దంగా వెళ్లిపోవడం సమాజం తలదించుకోవాల్సిన విషయం. కత్తిపోట్లకు గురైన పోలీసును ఆస్పత్రికి తరలించేందుకు కేవలం కొన్ని నిమిషాల సహాయం చాలు. ఒక్కరు కదిలినా, ముందుకు వచ్చి సాయం చేసినా ఒక కుటుంబం కన్నీటిలో మునిగేది కాదు. మానవత్వం చూపడం రిస్క్ కాదు.. బాధ్యత అని ఇప్పటికైనా గుర్తించాల్సిన అవసరం ఉంది.

అధికార లాంఛనాలతో కన్నీటి వీడ్కోలు..

(5వ పేజీ తరువాయి)



పాల్గొని పాడె మోశారు. ఉదయం నుంచి ప్రమోద్ ఇంటి వద్దే సీపీ సాయిచైతన్య ఉండి అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. కానిస్టేబుల్ మృతితో సీపీ ఉద్వేగానికి గురయ్యారు. అయ్యారు. ప్రమోద్ కుమారుడు తలకొరివి పెట్టాడు. ఈ అంతిమయాత్రలో పోలీస్ ఉన్నతాధికారులతో పాటు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు, నగర సీఐ, 1వ టౌన్ సీఐ, ఎస్సైలు, పోలీస్ వెల్ఫేర్ సం ఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

బోధన్ వెళితే బతికేవాడేమో..

రౌడీషీటర్ చేతిలో హత్యకు గురైన ప్రమోద్ 2003 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. ఇదివరకు ప్రమోద్ సీసీఎస్‌లో పనిచేసి ఆతర్వాత ట్రాఫిక్‌కు వెళ్లారు. జూలైలో జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా బోధన్‌కు బదిలీ కాగా ఉన్నతాధికారులను రిక్వెస్ట్ చేసి తన కొడుకు ఆరోగ్యం బాగాలేదని నిజామాబాద్ సీసీఎస్‌లో పనిచేస్తున్నారు. బోధన్‌కు బదిలీపై వెళితే ఈఘటన జరిగి ఉండేది కాదేమోనని, అలాగైనా బతికేవాడేమోనని బంధువులు, మిత్రులు తెలిపారు. అందరితో ఆప్యాయంగా ఉండే ప్రమోద్ మృతితో తోటి కానిస్టేబుల్స్ విషాదంలో మునిగిపోయారు. ప్రమోద్ చిన్న కుమారుడు చిన్నప్పటి నుంచి డయాలసిస్ అవసరం ఉన్నట్లు తెలసింది. అతడి అనారోగ్యం కారణంగానే ప్రమోద్ నిజామాబాద్‌లో పనిచేస్తున్నారు.